ప్రాజెక్టు వలన పర్యావరణము పై

ప్రభావిత విషయముల సంక్షిప్త నివేదిక

# చందు క్యాటిల్ ఫీడ్స్

**10 కి.లీ/రోజుకు ఇథనాల్ & 50 టన్ను/రోజుకు పశువుల దాణా తయారి పరిశ్రమ**

ప్లాట్ నం. 31 & 30B, సర్వే నం. 432/2P,

ఏ.పి.ఐ.ఐ.సి. ఇండస్ట్రియల్ పార్క్, కాకుటూరు గ్రామము,

వెంకటాచలం మండలము,

SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

**ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,**

**విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్.**

## 1.0.ప్రాథమికత

**చందు క్యాటల్ ఫీడ్స్**, వారు కాకుటూరు గ్రామము APIIC ఇండస్ట్రియల్ పార్క్, ప్లాట్ నం. 31 & 30B, సర్వే నం. 432/2P, వెంకటాచలం మండలము, SPSR నెల్లూరు జిల్లా నందు ప్రస్తుతం 50 టన్నులు/రోజుకు ఉత్పాదన సామర్థ్యం గల పశువుల దాణా యూనిట్ ను నడుపుచున్నారు. ఈ యూనిట్ కొరకు 1.6 ఎకరముల స్థలమును లీజుకు తీసుకొనబడినది. పశువుల దాణా ను తయారు చేయుటకు డిస్టిల్లెరీల నుండి వచ్చు స్పెంట్ వాష్ ను ముడి పదార్ధముగా ఉపయోగించు చున్నారు.

ఇప్పుడు ప్రస్తుత స్థలం లో ప్రతిరోజు 10 కిలో లీటర్ల సామర్ధ్యము గల ధాన్య గింజల ఆధారిత ఇథనాల్ ప్లాంటు ను నిర్మించుటకు ప్రతిపాదించడమైనది. ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నిర్మాణం తరువాత ఇథనాల్ ప్లాంటు నుండి వచ్చు స్పెంట్ వాష్ ను పశువుల దాణా తయారీ కి ముడి పదార్ధముగా ఉపయోగించెదరు.

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు విలువ రూ. 5.62 కోట్లు.

ఈ ప్రాజెక్ట్ ఉత్పత్తి సామర్ధ్యం ఈ విధముగా ఉండును

| క్ర. సం. | ఉత్పత్తి | సామర్ధ్యం |
|---|---|---|
| 1. | రెక్టిఫైడ్ స్పిరిట్ / ఇథనాల్ | 10 కి.లీ./రోజుకు |
| 2. | పశువుల దాణా | 50 టన్నులు/రోజుకు |
| | **అనుబంధ ఉత్పత్తి** | |
| 3. | కాల్షియమ్ హైడ్రాక్సైడ్ | 1 టన్ను/రోజుకు |
| 4. | కాల్షియమ్ కార్బోనేట్ | 1 టన్ను/రోజుకు |

పయనీర్ ఎన్విరో ల్యాబ్స్ మరియు కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ (NABET క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చే ఆమోదము పొందిన EIA కన్సల్టెన్సీ సంస్థ) భారత పర్యావరణ అటవీ మరియు వాతావరణ పరివర్తన మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ వారిచే ఆమోదించబడిన టిఒఆర్ ఆధారముగా ప్రతిపాదిత ప్రాజెక్టు స్థాపించుట కొరకు పరిసరములపై ప్రభావిత విశ్లేషణ రిపోర్టు తయారుచేసినారు. ఈ రిపోర్టులో ఈ క్రింది విషయములు వివరముగా తెలియజేయబడినవి.

ఎ). ప్రాజెక్టు స్టడీ జోన్ (10 కి.మీ. పరిధి) లోన పరిసరములు అనగా గాలి, నీరు, శబ్ద విశ్లేషణములు, వృక్ష, జంతు మరియు సాంఘిక స్థితిగతుల విశ్లేషణ.

బి). ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నుండి వచ్చే వాయు వ్యర్థములు, నీటి వ్యర్థములు, ఘన వ్యర్థములు మరియు శబ్ద తరంగముల విశ్లేషణ.

సి). ఈ ప్రాజెక్టు వారు ప్రతిపాదిస్తున్న కాలుష్య నివారణ పద్ధతులు మరియు పరిసరముల ప్రభావ రిపోర్టు క్లుప్త వివరణ.

డి). ఉత్పాదన దశలో పర్యావరణ పరిశీలన విధానము

## 1.1ప్రాజెక్టు స్థల వివరములు

- ✓ ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలము, భారత పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ వారి మెమోరాండమ్, 13వ తేది జనవరి, 2010 మరియు తదుపరి సవరణల లో పేర్కోనబడిన పారిశ్రామిక వాడలు / సమూహాల లోనికి రాదు.
- ✓ ఈ ప్రాజెక్టు స్థలము కు 1.5 కి.మీ. దూరములో వెంకటచలం గ్రామము (సమీప గ్రామము) ఉన్నది

- ✓ ప్రాజెక్టు 10 కిలో మీటర్ల పరిధిలో జాతీయ పార్కులు /వన్య మృగ సంరక్షణ కేంద్రాలు / బయో స్పియర్ రిజర్వు కాని లేవు.
- ✓ కనుపూరు పడమర రిజర్వు ఫారెస్ట్ (0.14 కి.మీ.), కాకుటూరు రిజర్వు ఫారెస్ట్ (2.4 కి.మీ.) కంటేపల్లి రిజర్వు ఫారెస్ట్ (1.6 కి.మీ.), కనుపూరు తూర్పు రిజర్వు ఫారెస్ట్ (1.6 కి.మీ.), చెముడుగుంట రిజర్వు ఫారెస్ట్ (4.3 కి.మీ.), చెరుకుముడి రిజర్వు ఫారెస్ట్ (6.8 కి.మీ.), దొంతలి రిజర్వు ఫారెస్ట్ (7.2 కి.మీ.), అమనచెర్ల రిజర్వు ఫారెస్ట్ (7.6 కి.మీ.), అంబాపురం రిజర్వు ఫారెస్ట్ (7.6 కి.మీ.), నెల్లూరు రిజర్వు ఫారెస్ట్ (8.0 కి.మీ.), కసుమూరు రిజర్వు ఫారెస్ట్ (7.0 కి.మీ.) మరియు సర్వేపల్లి రిజర్వు ఫారెస్ట్ (5.2 కి.మీ.) లు ప్లాంట్ నకు 10 కి.మీ. పరిధి లో ఉన్నాయి
- ✓ ప్లాంట్ స్థలమునకు 10 కి.మీ. పరిధి లో చారిత్రక మరియు పర్యాటక ముఖ్య ప్రదేశములు లేవు.
- ✓ ఈ ప్లాంట్ స్థలమునకు 40 మీ. దూరములో కనుపూరు కాలువ ఉన్నది.
- ✓ ప్రాజెక్టు 5 కిలో మీటర్ల పరిధిలో ఎలాంటి అంతర్ రాష్ట్ర సరిహద్దులు లేవు. (తమిళనాడు అంతర్ రాష్ట్ర సరిహద్దు 95 కి.మీ. దూరములో ఉన్నది).

## 1.2.ముడి పదార్థములు

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లో ఈ క్రింది ముడి పదార్థములను ఉపయోగించెదరు.

| క్ర. సం. | ముడి పదార్థములు | సేకరణ | పరిమాణము (టన్నులు / రోజుకు) | రవాణా చేయు విధానము |
|---|---|---|---|---|
| 1. | ధాన్య గింజలు (మొక్కజొన్న గింజలు, స్వీట్ సోర్ఘం గింజలు, విరిగిన బియ్యపు గింజలు మరియు ఇతర స్టార్చ్ ఆదారిత గింజలు) | స్థానిక ప్రాంతముల నుండి | 24 | రోడ్డు ద్వారా కవర్ చేయబడిన ట్రక్కుల్లో |
| 2. | పొడి గడ్డి / ధాన్యపు ఊక / డి ఆయిల్ చేసిన రైస్ బ్రాన్ | స్థానిక ప్రాంతముల నుండి | 26 | రోడ్డు ద్వారా కవర్ చేయబడిన ట్రక్కుల్లో |
| 3. | ఇంధనము : ఇండస్ట్రియల్ బర్నర్స్ | | | |
| | ఫర్నేస్ ఆయిల్ | స్థానిక ప్రాంతముల నుండి /ఎచ్.పి.సి.ఎల్ | 2 కి.లీ / రోజుకు | టాంకర్ల ద్వారా |
| 4. | కాల్షియమ్ ఆక్సైడ్ | పిడుగురాళ్ళ | 1 | రోడ్డు ద్వారా కవర్ చేయబడిన ట్రక్కుల్లో |

## 1.3 తయారు చేయు విధానము

**ఇథనాల్ / రెక్టిఫైడ్ స్పిరిట్**

మొదట ఈస్ట్ ను ధాన్యపు ద్రావణం తో కలపడం జరుగుతుంది. ఫెర్మెంటషన్ పద్దతి ద్వారా ధాన్యపు ద్రావణం లో ఉన్న చక్కర ను ఆల్కహాల్ మరియు కార్బన్ డయాక్సైడ్ గా పరివర్తనం జరుగుతుంది. డిస్టిల్లేశన్ పద్దతి ద్వారా ఫెర్మెంటషన్ చేసిన ధాన్యపు ద్రావణం నుండి రెక్టిఫైడ్ స్పిరిట్ ను ఉత్పత్తి చేయుదురు. రెక్టిఫైడ్ స్పిరిట్ నుండి కాల్షియమ్ ఆక్సైడ్ ను ఉపయోగించి ట్రే ఫిల్టర్ ప్రక్రియ ద్వారా ఇథనాల్ ను ఉత్పత్తి చేయుదురు.

**కార్బన్ డయాక్సైడ్ స్క్రబ్బింగ్**

ఫర్మంటేశన్ పద్దతి ద్వారా విడుదల అయిన కార్బన్ డయాక్సైడ్ ను స్క్రబ్ చేసి కాల్షియమ్ హైడ్రాక్సైడ్ తో కలప బడును. తద్వారా కాల్షియమ్ కార్బోనేట్ ఏర్పడును. దీనిని కాల్షియమ్ కార్బోనేట్ ను ఉపయోగించే కర్మాగారములకు ఇవ్వబడును.

## 1.4 నీటి వినియోగము

ఈ ప్రాజెక్టులో రోజుకు 60 క్యూబిక్ మీటర్ల నీరు అవసరమగును. ఈ ప్రాజెక్టు కొరకు అవసరమగు నీటిని భూగర్భము నుండి తీసుకొనబడును. భూగర్భం నుండి నీటిని తీసుకొనుటకు రాష్ట్ర భూగర్భ జల మండలి సంస్థ నుండి కావాల్సిన అనుమతి ని తీసుకోనబడినది.

| విభాగము | నీరు ( క్యూ.మీ. / రోజుకు) |
|---|---|
| ప్రాసెస్ వాటర్ | 48 |
| కూలింగ్ టవర్ మేకప్ | 10 |
| డొమెస్టిక్ | 2 |
| **మొత్తము** | **60** |

## 1.5 వ్యర్థ నీరు విడుదల మరియు ధర్మములు

ఈ ప్రాజెక్టు లో రోజుకు 49.6 క్యూబిక్ మీటర్ల వ్యర్థ నీరు వెలువడును. వ్యర్థ నీరు ఈ క్రింది విధముగా వెలువడును.

| విభాగము | వ్యర్థ నీరు ( క్యూ.మీ. / రోజుకు) |
|---|---|
| స్పెంట్ వాష్ | 48 |
| సానిటరీ వ్యర్థ నీరు | 1.6 |
| **మొత్తము** | **49.6** |

వ్యర్థ నీటి ధర్మములు

స్పెంట్ వాష్ మరియు సానిటరీ వ్యర్థ నీటి ధర్మములు (శుద్ధి చేయబడని) దిగువ చూపబడినవి.

**స్పెంట్ వాష్ ధర్మములు**

| క్ర. సం. | ధర్మములు | గాఢత |
|---|---|---|
| 1 | పి.హెచ్ | 3.8 – 7.5 |
| 2 | టీ.డి.యస్ (మి.గ్రా/లీ.) | 25,000-30,000 |

| | | |
|---|---|---|
| 3 | సీ.ఒ.డీ (మి.గ్రా/లీ.) | 55,000- 60,000 |
| 4 | బీ.ఒ.డీ (మి.గ్రా/లీ.) | 30,000-35,000 |

**సానిటరీ వ్యర్ధ నీరు ధర్మములు**

| క్ర. సం. | ధర్మములు | గాఢత |
|---|---|---|
| 1 | పి.హెచ్ | 7.0-8.5 |
| 2 | టీ.డి.యస్ (మి.గ్రా/లీ.) | 800-900 |
| 3 | సీ.ఒ.డీ (మి.గ్రా/లీ.) | 300-400 |
| 4 | బీ.ఒ.డీ (మి.గ్రా/లీ.) | 200-250 |

## 1.6 వ్యర్ధ నీటి శుద్ధి ప్రక్రియ

ఈ ప్లాంటులో స్పెంట్ వాష్ ప్రతి రోజు 48 కిలో లీటర్లు ఉత్పత్తి ఆగును. స్పెంట్ వాష్ ను పొడి గడ్డి / డి అయిల్డ్ రైస్ బ్రాన్ / ధాన్యపు ఊక తో కలిపి, తడి ముద్ద రూపములో (వెట్ కేకు) లేదా డ్రైయర్ తో పొడి పదార్ధముగా మార్చి పశువుల దాణా గా అమ్ముదురు. ఈ ప్లాంటు నుండి స్పెంట్ వాష్ ను బయటికి వదలబడదు. ఈ విధంగా కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు అనుగుణంగా శూన్య విసర్జన పద్ధతి అవలంభించబడును.

## 1.7.వాయు పరిసరములు

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నందు కుకింగ్, డిస్టిల్లెశన్ విభాగములకు మరియు డ్రైయర్ కు ఇండస్ట్రియల్ బర్నర్స్ అమర్చబడును. ఈ ఇండస్ట్రియల్ బర్నర్స్ లో ఫర్నస్ ఆయిల్ ఇంధనముగా వాడెదరు. డిస్టిలేషన్ విభాగమునకు ఇండస్ట్రియల్ బర్నర్స్ ద్వార వేడి చేసిన థెర్మిక్ ఫ్లూయిడ్ ను రియాక్టర్ జాకెట్ చుట్టూ పంపబడును.

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నందు పార్టిక్యులేట్ మ్యాటర్, నైట్రొజన్ ఆక్సైడ్స్ మరియు సల్ఫర్ డయాక్సైడ్ లు వెలువడును. ఫర్నస్ ఆయిల్ లో బూడిద శాతం తక్కువ ఉండుట వలన ఇండస్ట్రియల్ బర్నర్స్ నుండి వెలువడు వాయువులో ధూళి సాంద్రత 50 మి.గ్రా/ ఎన్ మీ$^3$ కంటే తక్కువగా ఉండును. ఇండస్ట్రియల్ బర్నర్స్ నుండి వచ్చు వాయువులు హాని రహితముగా గాలిలో బాగా కలిసిపోవుటకు వీలుగా కుకింగ్ మరియు డిస్టిల్లెశన్ విభాగములకు 22 మీటర్ల ఎత్తు గల చిమ్నీ మరియు డ్రైయర్ కు 18 మీటర్ల ఎత్తు గల చిమ్నీ అమర్చబడును.

# 2.0 పర్యావరణ సమాచారము

ఈ ప్లాంటు 10 కి.మీ. పరిధిలో అంబియంట్ ఎయిర్ క్వాలిటీ, నీటి ధర్మములు,ధ్వని తీవ్రతలు, వృక్ష, జంతు సముదాయము మరియు సామాజిక స్థితిగతుల వివరములు సేకరించబడినవి.

## 2.1 అంబియంట్ ఎయిర్ క్వాలిటీ

పార్టికులేట్ మ్యాటర్ ($PM_{2.5}$ & $PM_{10}$), సల్ఫర్ డయాక్సైడ్, నైట్రొజన్ ఆక్సైడ్ మరియు కార్బన్ మోనాక్సైడ్ ల సాంద్రతలను ఈ ప్రాజెక్టు సైటుకు 10 కి.మీ. పరిధిలో 8 ప్రాంతములలో నిర్ధారించబడినవి. వీటి సాంద్రతలు క్రింది విధముగా ఉన్నవి.

| | |
|---|---|
| పార్టికులేట్ మ్యాటర్ ($PM_{2.5}$) | 16.1 నుండి 20.3 మైక్రో గ్రాములు/క్యూ.మీ. |
| పార్టికులేట్ మ్యాటర్ ($PM_{10}$) | 26.9 నుండి 33.1 మైక్రో గ్రాములు/క్యూ.మీ. |
| సల్ఫర్ డయాక్సైడ్ | 6.7 నుండి 12.9 మైక్రో గ్రాములు/క్యూ.మీ. |
| నైట్రోజన్ ఆక్సైడ్స్ | 8.6 నుండి 14.1 మైక్రో గ్రాములు/క్యూ.మీ. |
| కార్బన్ మోనాక్సైడ్ | 285 నుండి 560 మైక్రో గ్రాములు/క్యూ.మీ. |

### 2.2 నీటి ధర్మములు

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు స్టడీ జోన్ లో 8 భూగర్భ జల నమూనాలు మరియు 2 ఉపరితల జల నమూనాలను తీసుకుని వాటిని భౌతిక, రసాయనిక మరియు బాక్టీరియాలజికల్ ధర్మముల కొరకు అనలైజ్ చేయబడినవి. ఈ నమూనాలన్నీ త్రాగునీటి నిర్దేశితములకు అనుగుణముగా ఉన్నవి.

### 2.3 ధ్వని విలువలు

ప్రతిపాదిత ప్రాజెక్టు స్టడీ జోన్ లో 8 ప్రాంతములలో ధ్వని కొలవబడినవి. స్టడీ జోన్ లో ధ్వని విలువలు 43.37 డిబిఎ నుండి 54.88 డిబిఎ వరకు ఉన్నవి.

## 3.0 పరిసరములపై ప్రభావము విశ్లేషణ మరియు నియంత్రణ విదానములు

### 3.1 వాయు పరిసరములపై ప్రభావము

ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో ఇండస్ట్రియల్ బర్నర్స్ నుండి పార్టిక్యులేట్ మ్యాటర్, నైట్రోజన్ ఆక్సైడ్స్ మరియు సల్ఫర్ డయాక్సైడ్ లు వెలువడును. ఇండస్ట్రియల్ సోర్స్ కాంప్లెక్స్ (ISC-3) మోడల్ సాఫ్ట్ వేరు ద్వారా ప్రాజెక్టు లో ఇండస్ట్రియల్ బర్నర్స్ వలన మరియు వాహనముల వలన వాయువుల భూ ఉపరితల సాంద్రతలలో పెరుగుదలను గుణించబడినవి.

| విభాగము | $PM_{10}$ (మై.గ్రా/క్యూ.మీ.) | $SO_2$ (మై.గ్రా/క్యూ.మీ.) | $NO_X$ (మై.గ్రా/క్యూ.మీ.) | CO (మై.గ్రా/క్యూ.మీ.) |
|---|---|---|---|---|
| ప్రాజెక్టు స్టడీ జోన్ లో గరిష్ట భూ ఉపరితల సాంద్రత | 33.1 | 12.9 | 14.1 | 560 |
| ప్రాజెక్టు వలన భూ ఉపరితల సాంద్రతలలో పెరుగుదల | 1.3 | 3.0 | 3.6 | -- |
| వాహనముల వలన భూ ఉపరితల సాంద్రతలలో పెరుగుదల | 0.01 | -- | 0.1 | 0.1 |
| ప్రాజెక్టు నిర్వహణ లో నికర సాంద్రతలు | **34.41** | **15.9** | **17.8** | **560.1** |
| నేషనల్ ఆంబియంట్ ఎయిర్ క్వాలిటీ నిర్దేశితములు | **100** | **80** | **80** | **2000** |

ఈ ప్రాజెక్టు నుండి వెలువడు పార్టిక్యులేట్ మ్యాటర్, నైట్రోజన్ ఆక్సైడ్స్ మరియు సల్ఫర్ డయాక్సైడ్ ల నికర సాంద్రతలు నివాసిత ప్రాంతములకు నిర్దేశించిన నేషనల్ ఆంబియంట్ ఎయిర్ క్వాలిటీ నిర్దేశితముల కంటే తక్కువగా ఉన్నవి. ఇందువలన ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు వలన వాయు పరిసరములపై ఎలాంటి దుష్ప్రభావము ఉండదు.

### 3.2 ధ్వని పరిసరములపై ప్రభావము

ఈ ప్రాజెక్టు లో ప్రధానముగా ఎయిర్ బ్లోయర్, గేర్ పుంపులు మరియు డిజి సెట్ ద్వారా ధ్వని వెలువడును. ఈ ప్రాజెక్టు నుండి వెలువడు ధ్వని తీవ్రతలు భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మరియు వాతావరణ పరివర్తన మంత్రిత్వ

శాఖ  నోటిఫికేషన్ ప్రకారము పగలు 75 డిబిఎ మరియు రాత్రి 70 డిబిఎ కంటే తక్కువగా ఉండును. ధ్వని తీవ్రతలు నిబంధనల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ ప్లాంటు నందు ప్లాంటు స్థలములో 1/3 వంతు చెట్ల పెంపకము చేపట్టుట వలన ధ్వని తీవ్రతలు మరింత తగ్గును.

### 3.3 నీటి పరిసరములపై ప్రభావము

ఈ ప్లాంటులో స్పెంట్ వాష్ ప్రతి రోజు 48 కిలో లీటర్లు ఉత్పత్తి ఆగును. స్పెంట్ వాష్ ను పొడి గడ్డి / ధాన్యపు ఊక తో కలిపి, తడి ముద్ద రూపములో లేదా డ్రైయర్ లో పొడి పదార్థముగా మార్చి పశువుల దాణా గా అమ్మబడును. ఈ ప్లాంటు నుండి స్పెంట్ వాష్ బయటికి వదలబడదు. ఈ విధంగా కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు అనుగుణంగా శూన్య విసర్జన పద్ధతి అవలంభించబడును. పరిశ్రమ ప్రాంగణములో వర్షపు నీటి ఇంకుడు గుంతలు నిర్మించెదరు. ఇందువలన  ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు వలన నీటి పరిసరములపై ఎలాంటి దుష్ప్రభావము ఉండదు.

### 3.4. వృక్ష, పశు, పక్షి, జంతుజాలములు, పంటల  పై ప్రభావము

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లో అవసరమగు వాయు కాలుష్య నియంత్రణ పరికరములు ఆమర్చి నిర్దేశితములకు అనుగుణముగా నడుపబడును. ఈ ప్రాజెక్టు నందు వ్యర్థ నీటి శూన్య విసర్జన అవలంబించబడును. ఘన వ్యర్థములను నిర్దేశితముల ప్రకారము ఇతర పరిశ్రమలలో వినియోగం కొరకు ఇవ్వబడును.  నిర్దేశితములకు అనుగుణముగా ప్లాంటు నడిపె ప్రక్రియ తో వృక్ష పశు, పక్షి మరియు జంతు జాలములు పంటల పై ఎలాంటి ప్రతికూల ప్రభావము ఉండదు.

### 4.0. పర్యావరణ పరిశీలన

కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు లోబడి అంబియంట్ ఎయిర్ క్వాలిటీ, చిమ్నీ విశ్లేషణ మరియు వ్యర్థ నీటి విశ్లేషణ చేసి నివేదికలను భారత పర్యావరణ అటవీ మరియు వాతావరణ పరివర్తన మంత్రిత్వ శాఖ, చెన్నాయ్ /ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి నివేదించబడును.

### 5.0. అదనపు అధ్యయనములు

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలము లో నివాసితులు లేరు. కావున పునరావాసము అవసరము లేదు.

### 6.0. ప్రాజెక్టు వలన లాభాలు

ఈ  ప్రాజెక్టు ఏర్పాటు చేయడము వలన ఉపాధి అవకాశములు లభించును. ఈ ప్రాజెక్టు వలన పరిసర ప్రాంతములలో భూ విలువలు పెరుగుట ద్వారా ప్రజల సామాజిక స్థితిగతులు పెరుగుటకు దోహద పడును. దశల వారిగా వైద్య పరీక్షలు నిర్వహించబడును. ఉద్యోగాలలో పరిసర గ్రామ వాసులకు  ప్రాధాన్యత కల్పించబడును.

## 7.0 పర్యావరణ పరిరక్షణ విధానము

### 7.1 వాయు పరిసరములు

ఇండస్ట్రియల్ బర్నర్స్ నుండి వచ్చు వాయువులు హాని రహితముగా గాలిలో బాగా కలిసిపోవుటకు వీలుగా కుకింగ్ మరియు డిస్టిలేషన్ విభాగములకు 22 మీటర్ల ఎత్తు గల చిమ్నీ మరియు డ్రైయర్ కు 18 మీటర్ల ఎత్తు గల చిమ్నీ అమర్చబడును.

## 7.2 నీటి పరిసరములు

ఈ ప్లాంటులో స్పెంట్ వాష్ ప్రతి రోజు 48 కిలో లీటర్లు ఉత్పత్తి ఆగును. స్పెంట్ వాష్ ను పొడి గడ్డి / ధాన్యపు ఊక తో కలిపి, తడి ముద్ద రూపములో లేదా డ్రైయర్ కు లో పొడి పదార్ధముగా మార్చి పశువుల దాణా గా అమ్మెదరు. ఈ ప్లాంటు నుండి స్పెంట్ వాష్ ను బయటికి వదలబడదు. ఈ విధంగా కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు అనుగుణంగా శూన్య విసర్జన పద్ధతి అవలంభించబడును. వర్షపు నీటి ఇంకుడు గుంతలు కట్టుట వలన భూగర్భ జల మట్టము పెరుగును.

## 7.3. ఘన వ్యర్ధముల ఉత్పత్తి మరియు వినియోగము

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నుంచి ఈ క్రింద పేర్కొనబడిన పరిమాణములలో ఘన వ్యర్ధములు విడుదలగును.

| క్ర. సంఖ్య | ఘన వ్యర్ధములు | పరిమాణము (టన్నులు/రోజుకు) | వినియోగము |
|---|---|---|---|
| 1 | కాల్షియమ్ హైడ్రాక్సైడ్ | 1 | సింమెట్ ప్లాంటులకు ఇవ్వబడును |
| 2 | కాల్షియమ్ కార్బోనేట్ | 1 | కాల్షియమ్ కార్బోనేట్ ను ఉపయోగించే కర్మాగారములకు ఇవ్వబడును. |
| 3 | వేస్ట్ లూబ్ ఆయిల్ | ౩౦౦ లీ/సంవత్సరమునకు | పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు గుర్తుంచబడిన పునరుపయోగించు వ్యాపారులకు ఇవ్వబడును |

## 7.4 ధ్వని పరిసరములు

ఈ ప్రాజెక్టు లోనుండి ప్రధానముగా ఎయిర్ బ్లోవర్, గేర్ పుంపులు మరియు డిజి సెట్ ద్వారా నామమాత్రపు ధ్వని వెలువడును. ఈ ప్రదేశములలో పని చేయు కార్మికులు ఇయర్ ప్లగ్స్ ధరించెదరు. ప్లాంటు స్థలములో మూడవ వంతు చెట్ల పెంపకము చేపట్టడము వలన ధ్వని తీవ్రతలు మరింత తగ్గును. చెట్ల పెంపకమును పరిపాలనా కార్యాలయము, వ్యర్ధ నీటి శుద్ధి ప్రక్రియ మరియు ఇతర ప్రదేశములలో చేపట్టబడును.

## 7.5 భూ పరిసరములు

స్పెంట్ వాష్ ను పొడి గడ్డి / ధాన్యపు ఊక తో కలిపి, తడి ముద్ద రూపములో లేదా డ్రైయర్ లో పొడి పదార్ధముగా మార్చి పశువుల దాణా గా అమ్మెదరు. ఈ ప్లాంటు నుండి స్పెంట్ వాష్ ను బయటికి వదలబడదు. ఈ విధంగా కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు అనుగుణంగా శూన్య విసర్జన పద్ధతి అవలంభించబడును. ఘన వ్యర్ధములు కూడా నిర్దేశితములకు అనుగుణముగా వినియోగించబడును కావున ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు వలన భూ పరిసరముల పై ఏలాంటి దుష్ప్రభావము ఉండదు.

## 7.6 చెట్ల పెంపకము

ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు నుండి వెలువడు వాయువులను, ధ్వని తీవ్రతలను తగ్గించుటలో, పర్యావరణ సమతుల్యతను కాపాడుటలో, నేల కోతను అరికట్టుటలో చెట్ల పెంపకము చాలా వరకు తోడ్పడును. ఈ ప్లాంటులో 0.54 ఎకరములలో చెట్ల పెంపకము చేపట్టబడును. కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి నిర్దేశితములకు అనుగుణముగా చెట్ల పెంపకము చేపట్టబడును.

******************